www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# దళితులకు స్మశాన వాటిక స్థలాలు కేటాయించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం : కెవిపిఎస్ రవి



**రొళ్ళ,మే12.అక్షర టైమ్స్:** మండల కేంద్రం నందు సోమవారం దళితులకు స్మశాన వాటిక స్థలాలు కేటాయించాలని రోళ్ల మండలం తాహసిల్దార్ కు కె.వి.పి.ఎస్ నేతలు విన్నవించారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి రవి మాట్లాడుతూ మండలంలో హెుట్టేబెట్ట గ్రామం, భాజయ్య పాళ్యం గ్రామంలో దళితులకు మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించే స్థలం లేకపోవడంతో మృత దేహాలకు అంతే క్రీలు నిర్వహించే స్థలం లేకపోవడంతో పూర్చిన్న చోటనే మృతదేహాన్ని పూడ్చాల్సిన ధయనీయ పరిస్థితి ఉందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి రవి అన్నారు. పాలకులు మారిన దళితుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. స్మశానానికి అదనంగా రెండు ఎకరాల స్థలం కేటాయించి వసతులు కల్పించాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జీవో 1235 ప్రకారం ప్రైవేటు స్థలానికి కొనుగోలు చేసి దళితులకు ఇవ్వాలని, అందులో కనీస వసతులు కూడా కల్పించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి రవి డిమాండ్ చేశారు. దళితుల స్మశాన వాటిక స్థలాల కేటాయింపు కోసం అన్ని తహసిల్దార్, సి ఆర్ డి ఓ కార్యాలయాల్లో అర్జీలు అందజేస్తామని, అధికారులు స్పందించకపోతే కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాజయ్యపాళ్యం దళిత నాయకులు దాసప్ప(గాళ్ళీ), చిక్క తిమ్మప్ప,ఎమ్మే.తిమ్మప్ప (బొంబేలక్క), (మూస)రంగప్ప, (షట్), తిమ్మరాయప్ప, తిమ్మరాజు (కుట్నీ), దాసప్ప (తందాని), రాజు (బీజోరి) తిమ్మ(కుంట), నరసప్ప (తలేబాడు), హెుట్టే బెట్ట గ్రామస్తులు బుడ్డయ్య, పూజారి లక్ష్మీనరసప్ప, కదిరప్ప పూజారి, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో ఉద్యోగం పొందిన వారిపై చర్యలు తీసుకోండి

- దొంగ ఉద్యోగులకు ఎన్ని రోజులు ఇచ్చిన జీతాలను వారి నుండి రిక్వెరీ చేయాలి
- యూనివర్సిటీలో చదువుతూ నకిలీ సర్టిఫికెట్లను పొందిన వారి అడ్మిషన్ను రద్దు చేయాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ కి గ్రీవెన్స్ లో విద్యార్థి సంఘాల ఫిర్యాదు



**అనంతపురం,మే10.అక్షర టైమ్స్:** అనంతపురం జిల్లా జేఎన్టీయూ ఓటిపిఆర్ఐలో అక్రమ ఉద్యోగాలపై చర్యలు తీసుకోవాలని ఈరోజు అనంతపురం జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ కి విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేశారు. అనంతరం ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి, వైయస్సార్ ఎస్ యు నాయకులు హేమంత్ కుమార్ బిసి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కేశవ్ గౌడ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో జేఎన్టీయూ ఓటిపిఆర్ఐ లో ఔట్సోర్సింగ్ సంబంధించిన లైబ్రరీ అసిస్టెంట్ ఉద్యోగం అక్రమ పద్ధతులలో దొంగ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగం పొందాలని కలెక్టర్ గారికి తెలియజేశారు. ఆ విద్యార్థిని ఎస్కే యూనివర్సిటీలో చదువుతున్న తరుణంలో ఆ విద్యార్థిని కోర్సు పూర్తి అవ్వకముందే కోర్సు పూర్తి అయినట్లు ఎలా సర్టిఫికెట్స్ వచ్చాయని వారు డిమాండ్ చేశారు. విద్యార్థిని ఇంకా ఎస్కే యూనివర్సిటీలో ఎంఎల్ఐసీ డిపార్ట్మెంట్లో విద్యను అభ్యసిస్తున్నప్పటికీ కోర్సు పూర్తి చేసుకున్నట్టు సర్టిఫికెట్ పుట్టించి వాటి ద్వారా ఏజెన్సీ రూపంలో ఔట్సోర్సింగ్ జాబును కట్టబెట్టడం జరిగిందని పేర్కొన్నారు.. ఒక ఉద్యోగం ఇచ్చేటప్పుడు విద్యార్థి పెడుతున్నటువంటి సర్టిఫికెట్లు ఒరిజినలా లేదంటే ఫోర్జరీ సంతకాలు పెట్టారా అనేది విచారణ జరపకుండా డైరెక్ట్ గా ఉద్యోగం జాయిన్ చేసుకోవడం సరైనది కాదని వారు పేర్కొన్నారు. కనీసం ఉద్యోగం పొందేటప్పుడు రిజిస్టర్ గారు సర్టిఫికెట్లు ఒరిజినల్వా లేదా అని చూసుకోవాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కోర్సు పూర్తయినట్టు సర్టిఫికెట్లు ఫోర్జరీ చేసినటువంటి వారి పైన విచారణ జరిపించి చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు..కరువు జిల్లా అనంతపురం జిల్లాలో ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి విద్యను అభ్యసిస్తూ పక్క జిల్లాలకు వెళ్లి చదువుకొని నోటిఫికేషన్లు పడితే మేము ఉద్యోగం పొందాలని ఆశతో ఒకవైపు విద్యార్థి నిరుద్యోగులు ఎదురుచూస్తూ ఉంటే కొంతమంది వ్యక్తులు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కానీ చిన్న చిన్న ఉద్యోగాలు కానీ ఫోర్జరీ సంతకాలు పెట్టిచ్చి పాస్ అయినట్టు సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలకు పొందుతావున్నారు. ఫోర్జరీ సంతకాలు చేసినటువంటి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ ఉద్యోగాలు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్న కార్తికేయ ఏజెన్సీ ని బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు నరేష్, మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్రర్ ఘాట్ ను సందర్శించనున్న మంత్రి నారా లోకేష్

- బత్తలపల్లిలో ఏర్పాట్లను పరిశీలించిన పరిటాల శ్రీరామ్
- ఆర్కే ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశ ఏర్పాట్లు పరిశీలన
- ధర్మవరం పార్టీ కార్యాలయంలో నేతలతో సమావేశం





**ధర్మవరం,మే11.అక్షర టైమ్స్:** ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ ను ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సందర్శించనున్నారు. ఈనెల 14, 15తేదీల్లో మంత్రి లోకేష్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ముందుగా 14వ తేదిన బత్తలపల్లికి చేరుకుని.. అక్కడ ఆర్డీటీ ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ ను సందర్శించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి లోకేష్ టీంతో కలిసి ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. ఘాట్ ను పరిశీలించిన అనంతరం ఆర్డీటీ ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యులతో మాట్లాడారు. ఇటీవల ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయించడంలో మంత్రి నారా లోకేష్ ఢిల్లీ స్థాయిలో కీలకంగా వ్యవహరించారని ఈ సందర్భంగా శ్రీరామ్ గుర్తు చేశారు. లక్షల మందికి సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ విషయంలో మొదటి నుంచి మంత్రి లోకేష్ సానుకూలంగా ఉన్నారని.. ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కోసం ఆయన చాలా కృషి చేశారన్నారు. అందుకే జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ముందు ఫాదర్ ఫెర్రర్ ఘాట్ ను సందర్శించనున్నట్టు తెలిపారు. ఆ తర్వాత ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను కూడా పరిశీలిస్తారని చెప్పారు. మరోవైపు బత్తలపల్లికి మంత్రి నారా లోకేష్ రానున్న నేపథ్యంలో భారీ స్వాగతం పలికే విధంగా శ్రీరామ్ ప్రణాళిక చేస్తున్నారు. ఆర్.కే. ఫంక్షన్ హాల్లో ధర్మవరం నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఉన్న నేపథ్యంలో అక్కడ కూడా ఏర్పాట్లను పరిశీలించారు. ఆ తర్వాత ధర్మవరంలోని పార్టీ కార్యాలయంలో ధర్మవరం పట్టణ, రూరల్ మండలాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నారా లోకేష్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, ఇతర వాటిపై చర్చించారు. బత్తలపల్లిలో మంత్రి లోకేష్ కు భారీ స్వాగతం పలికేందుకు శ్రేణులంతా తరలిరావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనను విజయవంతం చేద్దామని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

# నల్లచెరువులో పార్టీ బలోపేతంపై టీడీపీ సర్వసభ్య సమావేశం

- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా వ్యూహాలు





**నల్లచెరువు,మే11.అక్షర టైమ్స్:** కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు నల్లచెరువు మండల కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో టీడీపీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే కార్యకర్తల కష్టనష్టాలను తెలుసుకొని పలు తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తాటిచర్ల మాబుసాబ్, మాజీ మండల కన్వీనర్ నాగభూషణం, సింగళవిండో అధ్యక్షులు కమ్మల వెంకటరమణ,సీనియర్ నాయకులు నల్లబోతు అశ్వార్థనాయుడు,యువ నాయకులు సతీష్ చౌదరి, బి సి మండల అధ్యక్షులు కదిరిసాని దేవేంద్ర గౌడ్,తాటిచర్ల బావాజీ,నరసింహారెడ్డి, జింకా లక్ష్మీనారాయణ,తదితర మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పార్టీ గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు.

# కొనసాగుతున్న గ్రంథాలయ శిక్షణా తరగతులు గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి



**ధర్మవరం,మే11.అక్షర టైమ్స్:** పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు సజావుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ ఈ ఉచిత వేసవి శిక్షణా తరగతులు విద్యార్థులకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందని తెలిపారు. పిల్లలకు కథలు చెప్పుట ఇంగ్లీషులో గ్రామర్ తెలియజేయుట తదితర విషయాలను శిక్షణా తరగతుల్లో భాగంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యఅతిథిగా పేర్కొన్న కేశవ విద్యార్థులకు గణితంలోని మెలుకులను, సులభంగా చేసే విధానమును వారు తెలియజేశారు. తెలుగు పుస్తక చదివించుట చెప్పించడం జరిగిందన్నారు. తదుపరి విద్యార్థులకు చెస్సు క్యారం బోర్డ్స్ ఆటలను కూడా నేర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రాము, శివమ్మ ,రమణ నాయక్, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

# రైతులు ఉద్యాన పంటలను రక్షించుకునేందుకు తగిన జాగ్రత్తలను పాటించాలి

- ఉద్యాన అధికారి అమరేశ్వరి



**ధర్మవరం,మే11.అక్షర టైమ్స్:** రైతులు ఉద్యాన పంటలను రక్షించుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఉద్యాన అధికారి అమరేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ఎల్నీనో ప్రభావం వలన వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాలలో తాము సూచించిన ప్రకారం పంటలు వేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నేలలో తేమను నిల్వ ఉంచడానికి చెట్ల చుట్టూ ఎండిన ఆకులు ,వరిగడ్డి ,కొబ్బరి చెక్కలు, లేదా ప్లాస్టిక్ మల్చింగ్ వంటి వాటితో నేలకు కప్పడం వల్ల తేమ నిల్వ ఉంటుందని తెలిపారు. వంట పూర్తి అయిన తోటలలో ప్రూవింగ్ చేయడం ద్వారా నీటి వినియోగం తగ్గుతుందన్నారు. డ్రిప్పు ద్వారా ఉదయము లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే నీరు పెట్టాలి అని తెలిపారు. అధిక రసాయన ఎరువులు వాడడం పూర్తిగా తగ్గించాలని, పశువుల ఎరువు వాడకం వల్ల నేలలో నీరు నిల్వ ఉండే సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఫారం పాండ్లు, వర్కోలేషన్ గుంతలు నిర్మించుకోవాలని, పూత కాయ ఏర్పడే దశలలో చెట్లకు తప్పనిసరిగా నీరు అందించాలని తెలిపారు. యూరియా మూడు గ్రాములు మల్టీకే ఐదు గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయడం వలన మొక్కలలో పెట్ట పరిస్థితులను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. కావున రైతులు పై విషయాలను గమనించి సరైన పద్ధతులతో పంటలను వేసుకోవాలని తెలిపారు.

# డ్రైవర్ల కు ఉద్యోగ అవకాశాలు..

ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ



**ధర్మవరం,మే11.అక్షర టైమ్స్:** ధర్మవరం ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండని ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., ధర్మవరం డిపోలో ఆన్ కాల్ డ్రైవర్లగా డైలీ వేజెస్ ప్రాతిపదికన పనిచేయుటకు హెవీ లైసెన్స్ కలిగి ఉండి అనుభవం కలిగిన డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి వాహనం నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను అని తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో డిపో మేనేజర్ కార్యాలయమును సంప్రదించవలెను అని తెలిపారు. పరిమిత ఖాళీలు మాత్రమే ఉన్నందున ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును అని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెంచాలి

డెడికేటెడ్ కమిషన్‌కు మల్లెవారి వడ్డీ పాపన్న వినతి

**పుట్టపర్తి,మే11.అక్షర టైమ్స్:** బీసీలకు చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని కొత్తచెరువు మండలానికి చెందిన మల్లెవారి వడ్డీ పాపన్న డెడికేటెడ్ కమిషన్‌కు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో బీసీలు 54 శాతం ఉన్నప్పటికీ రాజకీయ ప్రాతినిధ్యం తక్కువగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 80 నుంచి 85 ఎమ్మెల్యే స్థానాలు బీసీలకు రిజర్వ్ చేయాలని కోరారు. గతంలో అమలులో ఉన్న 39 శాతం బీసీ రిజర్వేషన్లు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో కనీసం 6 నుంచి 7 అసెంబ్లీ స్థానాలు, రెండు ఎంపీ స్థానాలు బీసీలకు కేటాయించాలని సూచించారు. అలాగే జడ్పీటీసీలలో కూడా బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

# 17న దేశవు ఎద్దుల పోటీలు

**పెద్దవడుగూరు,మే11.అక్షర టైమ్స్:** మండల కేంద్రమైన పెద్దవడుగూరు లో ఈనెల 17వ తారీఖున రాష్ట్ర స్థాయి దేశపు ఎద్దుల పోటీలను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. వంక వీధిలోని ఆంజనేయస్వామి దేవాలయం భక్తులు కమిటీ సభ్యులు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని మొదటి బహుమతి 25 వేలు, రెండవ బహుమతి 20 వేలు, మూడవ బహుమతి 15 వేలు, నాల్గవ బహుమతి 10 వేలు, ఐదవ బహుమతి 5 వేలు, ఆరవ బహుమతి 3 వేలు, ఏడవ బహుమతి 2 వేలు, ఎనిమిదవ బహుమతి 1 వేయి రూపాయలు నగదు బహుమతులను అందిజేయడం జరుగుతుందని అన్నారు. రైతులు తమ ఎద్దుల తో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నీరు సంరక్షణ- భవిష్యత్తులో నీటి పొదుపు అనే అంశంపై ఆర్డిఓకు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు

- అసెంబ్లీ ఇంచార్జ్ ముప్పూరి దేవరాజ్



**కళ్యాణదుర్గం,మే11.అక్షర టైమ్స్:** భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సూచనల మేరకు జనతా వారధి కార్యక్రమంలో భాగంగా గ్రీవెన్స్ డే సందర్భంగా ఈరోజు కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు కళ్యాణదుర్గం బిజెపి నాయకులు నీరు -సంరక్షణ భవిష్యత్తులో నీటి పొదుపు అనే అంశంపై వినతిపత్రం అందజేసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు. ఎస్ ఐ ఆర్ కళ్యాణదుర్గం అసెంబ్లీ ఇన్చార్జ్ ముప్పూరి దేవరాజ్ సీనియర్ నాయకులు స్టేట్ కౌన్సిల్ మెంబర్ చెక్క సుబ్రహ్మణ్యం సీనియర్ నాయకులు జిల్లా ప్రశిక్షణ ప్రోగ్రాం కోకన్వీనర్ బంగారు మల్లారెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల బండ్ల ఆంజనేయులు కళ్యాణ్ దుర్గం అసెంబ్లీ కో కన్వీనర్ ర్ కే గంగాధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు కే సుధాకర్ బ్రహ్మసముద్రం మాజీ మండల అధ్యక్షుడు టి.రామదాసు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తలారి కిష్టప్ప ఎస్సీ మోర్చా నాయకులు రాజేష్ బండి సుధా, కురుబ ముక్కన్న తదితరులు పాల్గొన్నారు

# గుంతకల్ పట్టణంలో జనాభా గణన ను స్వయంగా మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి పర్యవేక్షించారు



**గుంతకల్,మే11.అక్షర టైమ్స్:** ప్రతినిధి గుమ్మనూరు హరి అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం లో జరుగుతున్న సైన్స్ స్2027 పక్రియను స్వయంగా మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి క్షేత్రస్థాయిలో ముందుగా పర్య వేక్షించారు అలాగే తిలక్ నగర్ మరియు హనుమేష్ నగర్ మరియు పాత గుంతకల్ ఏరియా ప్రాంతాల్లో పర్యటించిన ఆమె గణన తీరును పరిశీలించి సిబ్బందికి సూచనలు దగ్గరుండి చేశారు ఎటువంటి తప్పులు లేకుండా వివరాలను సేకరించాలని ఆదేశించారు అలాగే నిర్ణత సమయంలో గా తొందరగా ప్రక్రియను పూర్తి చేయాలని సిబ్బందికి తెలియజేసిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతకల్ పట్టణంలో వాటర్ ప్లాంట్ల ను మొత్తం ఆకస్మిక తనిఖీ చేసిన హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి





**గుంతకల్,మే11.అక్షర టైమ్స్:** ప్రతినిధి గుమ్మనూరు హరి మున్సిపల్ కమీషనర్ లక్ష్మీదేవి ఆదేశాల మేరకు, గుంతకల్ పట్టణ ంలో హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణం లో నడుపుతున్న పలు వాటర్ ప్లాంట్లను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. సరిఅయిన పత్రాలు (×రూా లైసెన్స్, ౹ణూా) ఎవతీఅటఅఘ్వ,) చీూజ,ఎతీఘఎవ )శ్రీఅఎవఅంవ)మరియు మున్సిపాలిటీ ఆఫీసర్స్ అనుమతి లేకుండా వాటర్ ప్లాంట్లల నడుపకూడదని యజమానులను హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించిన హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పామిడిలో నేడు హనుమాన్ జయంతి శోభయాత్ర బైక్ ర్యాలీ



**పామిడి,మే11.అక్షర టైమ్స్:** పామిడి పట్టణంలో నేడు మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్ర (బైకు యాత్ర)ను నిర్వహిస్తున్నట్లు హిందూ సంస్థల ప్రతినిధులు జోజోడే కుమార్, బి.రాజశేఖర గౌడ్, పి. బి. శ్రీనివాసులు పత్రికా ప్రకటనలో తెలిపారు.సాయంత్రం 4.30కు భోగేశ్వర స్వామి దేవాలయం నుండీ బయలు దేరి మెయిన్ బజారు, బొడ్రాయి, తలవాళ్ళకట్ట,పామిడమ్మ వీధి, బెస్తవీది గుండా సాగి సరస్వతి విద్యామందిరం చేరుకుంటుంటుందని అన్నారు. ఈ శోభాయాత్రలో 12అడుగుల నూతన హనుమాన్ విగ్రహంను ప్రత్యేకంగా ర్యాలీలో ప్రదర్శింపబడుతుందని తెలిపారు. కావున హిందువులందరూ పాల్గొని హనుమాన్ కృపకు పాత్రులవుదురని కోరుతున్నామన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**- వడ్డెరలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలి**

**- డెడికేటెడ్ కమిషన్‌కు రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు వినతి**



**పుట్టపర్తి,మే11.అక్షర టైమ్స్:** రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయం చేయాలని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతి పత్రం సమర్పించారు.శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలానికి చెందిన వల్లిపి శ్రీనివాసులు సమర్పించిన వినతిలో బీసీలు రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వర్గమని, అయినప్పటికీ రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం దక్కడం లేదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు కేవలం 18 శాతం మాత్రమే అవకాశం కల్పించారని, ఇది బీసీలకు జరిగిన అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, అందులో వడ్డెర వర్గానికి కూడా తగిన స్థానం కల్పించాలని కోరారు. వడ్డెరలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గమని, స్థానిక సంస్థల్లో వారికి ప్రాతినిధ్యం పెరిగితే గ్రామీణ స్థాయిలో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.బీసీల రాజకీయ సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని వల్లిపి శ్రీనివాసులు వినతిపత్రంలో పేర్కొన్నారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులకు యోగా నేర్పుతున్న శాంతి ఆనంద పాఠశాల

**- యోగాతో ఏకాగ్రత, ఆరోగ్యం పెంపొందించుకోవాలని సూచన**

**- నేషనల్ యోగా కోచ్ బొగ్గు ప్రభావతి రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తరగతులు**







**ముదిగుబ్బ,మే11.అక్షర టైమ్స్:** ముదిగుబ్బ మండల కేంద్రంలోని శాంతి ఆనంద పాఠశాలలో రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సమ్మర్ యోగా క్యాంప్ ఘనంగా ప్రారంభమైంది. శ్రీ సత్యసాయి జిల్లా యోగా అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక శిబిరానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. నేషనల్ యోగా కోచ్ బొగ్గు ప్రభావతి రాజశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణా కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొని వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామ పద్ధతులు నేర్చుకుంటున్నారు. ప్రస్తుతం విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో యోగా విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, మానసిక ప్రశాంతత పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానం అలవడటంతో పాటు శరీరానికి చురుకుదనం, మనసుకు ప్రశాంతత లభిస్తాయని వివరించారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఈ యోగా క్యాంప్‌ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతుల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ముఖ్యంగా తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం, సూర్య నమస్కారాలు వంటి యోగా ఆసనాలను శిక్షకులు ప్రదర్శిస్తూ వాటి ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే యోగా అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, యోగా వంటి శారీరక వ్యాయామాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ఇలాంటి శిబిరాలకు పంపించి ప్రోత్సహించాలని కోరారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పి ఏ సి ఎస్ - ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ





**కళ్యాణదుర్గం,మే11.అక్షర టైమ్స్:** జీవో నెం. 322 కాపీల దహనం చేసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పి ఏ సి ఎస్ - ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి -- సీఐటీయూ డిమాండ్ చేసినది ఈరోజు కళ్యాణదుర్గంలోని ఏడీసీసీ బ్యాంకు కార్యాలయం ఎదుట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ పి ఏ సి ఎస్ ఎంప్లాయిస్ యూనియన్ - సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ జీవో నెంబర్ 322 కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు టి నారాయణస్వామి మాట్లాడుతూ, పి ఏ సి ఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన ప్రయోజనాలు పూర్తిగా అమలు చేయకుండా మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవోలో ప్రకటించిన ఇరవై శాతం "హైక్" కూడా బేసిక్ పేలో కలపకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. అలాగే నాబార్డ్ "కెపాసిటీ టూ పే " నిబంధనల పేరుతో ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు.యూనియన్ నాయకులు మాట్లాడుతూ, సహకార సంఘాల ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి సిపిఎం,సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్, సీఐటీయూ నాయకులు కే రంగనాయకులు, పాల్గొని ఉద్యోగుల పోరాటానికి సంఘీభావం ప్రకటించారు. ధర్నా సందర్భంగా ఉద్యోగులు నినాదాలు చేస్తూ జీవో నెంబర్ 322 కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరారు.

ముఖ్య డిమాండ్లు: పి ఏ సి ఎస్ ఉద్యోగులకు ప్రకటించిన ఇరవై శాతం హైక్‌ను పూర్తిగా అమలు చేయాలిహైక్‌ను బేసిక్ పేలో కలపాలి ఉద్యోగుల వేతన, సర్వీస్ భద్రత కల్పించాలి,నాబార్డ్ నిబంధనల పేరుతో ఉద్యోగుల హక్కులను తగ్గించకూడదు. ఈ కార్యక్రమంలో రంగనాథ్, అచ్యుత్, నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కునుకుంట్లలో వ్యవసాయ యాంత్రీకరణ పైన సమావేశం




**తాడిమర్రి,మే11.అక్షర టైమ్స్:** తాడిమర్రి మండలంలోని కునుకుంట్ల గ్రామపంచాయతీలో అగ్రికల్చరల్ మేకనైజేషన్ రాయితీ పథకం కింద వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శంకర్ నాయక్ విస్తరణాధికారి తెలియజేశారు, ఈ పథకం ద్వారా పవర్ టిల్లర్లు రోటవేటర్లు హార్వెస్టింగ్ ప్రెషర్లు స్ప్రేయర్లు నూర్పిడి యంత్రాలు విత్తన గొర్రెలు ట్రాక్టర్ అనుబంధ పరికరాలు రైతులకు 40 నుండి 50% రాయితీ ఎస్సీ ఎస్టీలకు 50% మహిళా రైతులకు 50% మిగతా వారికి 40% రాయితీ మీద వ్యవసాయ పరికరాలను ప్రభుత్వము అందజేయనున్నారు దీంతో రైతులకు ఖర్చు తగ్గి పనితీరు మెరుగుపడుతుందని తెలియజేయడమేంది వ్యవసాయ యంత్రాలు కావలసినవారు ప్రభుత్వము తెలియజేయబడిన వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు స్వయంగా చేసుకోవచ్చని అలాగే రైతు సేవ కేంద్రాల ద్వారా కూడా అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు దరఖాస్తు చేసుకోదలుచుకున్నవారు స్థానిక రైతు సేవ కేంద్రం అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు భూమి కలిగిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నవారు గత మూడు సంవత్సరాల్లో కనీసము మూడు పంటల సీజన్ లో పంట నమోదు చేసిన రైతులు అర్హులని తెలియజేశారు గత సంవత్సరము ఈ పథకం కింద లబ్ధి పొందని వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే అవకాశం కలదని తెలియజేశారు ఎంపికను ఆన్లైన్ లాటరీ విధానం ద్వారా పారదర్శకంగా నిర్వహించనున్నారు జాయింట్ కలెక్టర్ సమక్షంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యుల సమక్షంలో లాటరీ నిర్వహించి ఆమోదము చేసి తొలి జాబితా విడుదల చేసి అనంతరము మంజూరు పత్రాలు జారీ చేయబడతాయని తెలియజేయడమైనది రైతులు దరఖాస్తు చేసుకున్నటకు మే నెల 19వ తారీకు వరకు సమయము కలదని ప్రభుత్వము తెలియజేయడమైనది దరఖాస్తు చేసుకున్న తర్వాత తుది జాబితాలో లాటరీ పద్ధతిలో ఎవరికైతే లభిస్తుందో వారి జాబితా విడుదల చేసిన తర్వాత 15 రోజుల లోపల వారు దరఖాస్తు చేసుకున్న పరికరం యొక్క ఖరీదును ఆన్లైన్లో ద్వారా చెల్లించిన తర్వాత 20 నుండి 25 రోజులు లోపల సంబంధిత కంపెనీల వారు రైతులకు యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుంది ఆ తర్వాత మండల స్థాయి రైతు సేవ కేంద్రం స్థాయి అధికారులు అట్టి పరికరాలను ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వానికి తెలియచేయడం జరుగుతుంది . కావున మండలంలోని రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించగలరని తెలియజేయడమైనది ఎటువంటి సందేహాలు రైతులకు వచ్చినట్లయితే స్థానిక రైతు సేవా కేంద్రం అధికారులను గాని మండల వ్యవసాయ అధికారి గాని అడిగి నివృత్తి చేసుకోగలరు అని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు.

## విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసి వృత్తి నైపుణ్యాలలో శిక్షణనివ్వండి

**- 28 ఏళ్లుగా సాయికళ - మాళప్ప దంపతులు పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం**

**- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య- బాలాజీ**







**హిందూపురం,మే11.అక్షర టైమ్స్:** వేసవి సెలవులలో కాలం వృధా చేయకుండా వ్యసనాలకు బానిసలు కాకుండా పేద విద్యార్థులందరినీ ఒకచోట చేర్చి వారికి వివిధ రకాలైన శిక్షణలు ఇచ్చి వారిని ప్రయోజకులుగా చేయడానికి పాటుపడుతున్న మార్గదర్శి విద్యానికేతన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు కె. సాయికళ,కార్యదర్శి కే. మాళప్ప అభినందనీయులని పేర్కొన్నారు. పేద విద్యార్థుల కోసం 28 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తూ కరాటే, కంప్యూటర్, యోగ, డ్రాయింగ్, డాన్స్,చక్కని దస్తూరి,క్రమశిక్షణ విద్యనందిస్తున్న మార్గదర్శి విద్యనికేతన్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలు అన్నారు.హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లోగల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో కొనసాగుతున్న 28 వ సం. ఉచిత వేసవిబడి విద్యార్థుల సమక్షంలో సోమవారం ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే పిఎ లు హాజరై ప్రసంగించారు.రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేషన్ నాగరత్న మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో నిర్వహిస్తున్న వేసవిబడి విద్యార్థులకు హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సేవాస్ఫూర్తితో దాతలు పార్లమెంట్ సెక్రటరీ వి.రుబీనా బేగం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబూబకర్ విద్యార్థులకు అన్నదానం చేశారు. ముఖ్య అతిథులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కె.మాళప్ప,రుబీనా బేగం, అబూబకర్, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్, ,ఉపాధ్యాయులు కే.సాయికళ, మమత, సిరి, సాయి, సమీరా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్ కాంపౌండ్ గోడలో ఉన్న టీ స్టాల్ ను తొలగించాలి

**- టీ స్టాల్ వల్ల ప్రభుత్వ మహిళా హాస్టల్ విద్యార్థులకు ఇబ్బందులు**

**- నిత్యం రద్దీ ఉన్న ప్రాంతంలో టీ స్టాల్ వల్ల ట్రాఫిక్ తీవ్ర అంతర్యాయం**

**- టీ స్టాల్ ను తొలగించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం**

**- కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ టీ స్టాల్ ను తొలగిస్తామని హామీ**

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ కి వినతి పత్రం అందజేత**



**అనంతపురం,మే11.అక్షర టైమ్స్:** అనంతపురం నగరంలో ఆది మూర్తి నగర్ ప్రాంతంలో గిల్డప్ సర్వీస్ స్కూల్ కాంపౌండ్ గోడలో ఉన్న టీ స్టాల్ ను తొలగించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆనంద్ కి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ.. నిత్యం రద్ధి ఉన్న ప్రాంతంలో గిల్డప్ స్కూల్ కాంపౌండ్ వాల్ లో ఏర్పాటు చేసిన టీ స్టాల్ వల్ల పక్కనే ఉన్న ప్రభుత్వ మహిళా హాస్టల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు వాటితో పాటు నిత్యం ఈ ప్రాంతంలో ఎస్పీ కార్యాలయం ప్రైవేట్ ఆసుపత్రులు ఉండడం వలన జన సంచారం ఎక్కువగా వస్తూపోతూ ఉంటారు. అక్కడ టీ స్టాల్ వల్ల వందల మంది సామాన్య ప్రజలు రోడ్ల మధ్యలో టు వీలర్లు వదిలేసి ఉంటారు. దాని వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది.. టి స్టాల్ దగ్గర నుండి మహిళా విద్యార్థులు రోజు పాఠశాలకు కళాశాలకు 1000 నుంచి 1500 మంది విద్యార్థులు ఉదయం సాయంత్రం వస్తూపోతూ ఉంటారు ఆ సమయంలో చిన్న పిల్లలు కళాశాల విద్యార్థినిలు వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. టీ స్టాల్ కు వచ్చే కస్టమర్లు బహిరంగ ధూమపానం, టీ సేవిస్తూ వారి వాహనాలను రోడ్డుకు అడ్డంగా నిలిపి ఉండడం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడిందన్నారు. ముఖ్యంగా అక్కడికి వచ్చే యువకులు మహిళా హాస్టల్ విద్యార్థుల పట్ల యూటీజింగ్ ర్యాగింగ్ చేస్తున్నారు దీనివల్ల విద్యార్థులు మానసికంగా గురవుతున్నారు. ఈ హాస్టల్లో ఉండే మహిళా విద్యార్థులకు భద్రతకు ఈ టీ స్టాల్ తీవ్రమైన ముప్పుగా ఉన్నది ఉదయం, సాయంత్రం వేళలో ఈ టీ స్టాల్ దగ్గర జన సంచారం అధికంగా ఉండడం వలన తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. ప్రభుత్వ బాలికల హాస్టల్ దగ్గర బహిరంగ ధూమపానం అల్లరి మొక్కలు టీ స్టాల్ వేదికగా ఇలాంటి కార్యక్రమాలకు నిలయంగా ఉన్న టీ స్టాల్ ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. మహిళా విద్యార్థినిల భద్రత చదువు, భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని హాస్టల్ సమీపంలో ఉన్న టీ స్టాల్ ను మరొక ప్రాంతానికి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిత్యం ప్రతిరోజు వందల వెహికల్స్ తిరిగే ప్రాంతంలో టీ స్టాల్ అక్కడ ఉండడం వలన ఉదయం సాయంత్రం సగం రోడ్డుకు అడ్డంగా టు వీలర్లు పెట్టి ఉంటారు పక్కనే హాస్పిటల్స్ కూడా ఉన్నాయి ఎవరికైనా ఎమర్జెన్సీగా ఉండి అంబులెన్స్ లో వెళ్లాలన్నా కూడా దారి ఉండనేటువంటి పరిస్థితి అక్కడ ఉంటుందన్నారు పదిసార్లు ఆరని కొట్టినా కూడా ఎవరు కూడా బైకు తీయని పరిస్థితి. ఇలాంటి ప్రాంతంలో టీ స్టాల్ ఉండడం వల్ల ప్రజలకు, మహిళా హాస్టల్ విద్యార్థినిలకు ఇబ్బందికరంగా ఉంటుంది కావున తక్షణమే టీ స్టాల్ ను తెలిపారు లేనిపక్షంలో టీ స్టాల్ ను తొలగించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఈ సమస్య పైన సానుకూలంగా స్పందిస్తూ ఇప్పటికే గిల్డప్ సర్వీస్ స్కూల్ ట్రస్ట్ వారికి తెలియజేయడం జరిగింది. మరొకసారి వారికి తెలియజేసి టి స్టాల్ తొలగిస్తామని తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, సహాయ కార్యదర్శి ఉమా మహేష్, నగర అధ్యక్షులు మంజునాథ్, జిల్లా ఆఫీస్ నగర నాయకులు నాని, ఆఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## బద్దె నాయక్ ఆదర్శంగా తీసుకొని సేవా పథంలో కళ్యాణదుర్గం విశ్రాంత ఉద్యోగులు : నరసింహులు

**కళ్యాణదుర్గం,మే11.అక్షర టైమ్స్:** స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో సోమవారం మానవత్వమే పరమావధిగా సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. మల్లికార్జున గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.

### వస్త్ర దానం మరియు ఆర్థిక భరోసా

నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల్లో సేవలందిస్తూ పేదల గుండెల్లో నిలిచిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సమక్షంలో, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఏ. నరసింహులు తన ఉదారతను చాటుకున్నారు. పట్టణంలోని 15 మంది అనాథలు మరియు నిరుపేదలకు ఆయన స్వయంగా వస్త్ర దానం చేశారు. అనంతరం, కళ్యాణదుర్గం మండలం గొల్ల గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో మానసిక వికలాంగులు ఉండటం గమనించి, వారిని ఆదుకోవడానికి నరసింహులు రూ.10,116 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

### వెల్లువెత్తిన విరాళాలు

బాధిత కుటుంబ పరిస్థితిని చూసి చలించిన ముఖ్య అతిథి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ తక్షణ సాయంగా రూ.2,000లి రూపాయలు అందజేశారు. వీరి స్ఫూర్తితో అక్కడ ఉన్న పలువురు విశ్రాంత ఉద్యోగులు కలిసి మరో రూ.10,000 రూపాయలు జమ చేశారు. వెరసి, ఆ కుటుంబానికి మొత్తం





రూ.22,116 రూపాయల నగదును అందజేసి కొండంత అండగా నిలిచారు. "పేదరికంలో ఉండి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని ఆదుకోవడం మనందరి బాధ్యత. సామాజిక స్పృహతో విశ్రాంత ఉద్యోగులు చేస్తున్న ఈ కృషి అభినందనీయం." శ్రీ బద్దే నాయక్ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఘన సన్మానం



సమాజ సేవలో ముందుంటున్న బద్దే నాయక్ మరియు ఉదారత చాటుకున్న నరసింహులు గారిని విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.?ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పే స్వామి, ట్రస్ట్ ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, చల్లా కిషోర్, శివప్రసాద్, భగవాన్ దాస్, ఇస్మాయిల్, విజయ్ కుమార్, మరెన్న, అంపన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌కు కొత్త సవాల్.. పిల్లల్లో చాపకింద నీరులా ఆ వ్యాధి.. నగరాల్లోని చిన్నారులపైనే పంజా



ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.2 మిలియన్ల మంది (0–19 ఏళ్లలోపు) టైప్ 1 మధుమేహంతో సతమతమవుతుండగా, ఇందులో భారత్ వాటా గణనీయంగా ఉంది. దేశంలో ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చిన్నపిల్లల్లో టైప్ 1 మధుమేహం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దీనిపై అవగాహన, అందుబాటులో ఉన్న వనరులు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. టైప్ 1 మధుమేహం అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి. దీనిలో ప్యాంక్రియాస్ చాలా తక్కువ లేదా అసలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. ఇది టైప్ 2 మధుమేహంలా జీవనశైలి కారకాలతో ముడిపడి ఉండదు. తరచుగా పిల్లలు, టీనేజర్స్‌లో ఇది బయటపడుతుంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 0–19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 1.2 మిలియన్ల మంది దీని బారిన పడ్డారు. ఇందులో భారతదేశం గణనీయమైన వాటాను కలిగి ఉంది. భారతదేశంలో సుమారు లక్ష మందికి పైగా పిల్లలు టైప్ 1 మధుమేహంతో జీవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దీని ప్రాబల్యం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, హర్యానాలోని కర్నాల్‌లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందికి 26.6 మందికి ఈ వ్యాధి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 4.27 మందిగా ఉంది.